# ఉగ్రదాడి మృతులకు 'జాప్' నివాళి





**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కాశ్మీర్‌లోని పెహల్గాంలో ఉగ్రవాదుల దాడికి నిరసనగా జాప్ (జర్నలిస్టు అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్) ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నెల్లూరులోని అంబేద్కర్ విగ్రహం వద్ద మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాప్ నాయకులు మాట్లాడుతూ.. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల తూటాలకు బలైన హిందూ సోదరుల శరీరం నుండి చిందిన ప్రతి రక్తపు బొట్టు సమాధానాన్ని కోరుతుందన్నారు. ఉగ్రవాదులకు కేంద్రం త్వరలోనే బుద్ధి చెబుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

శనివారం | 26 ఏప్రిల్ 2025 | పేజీలు 8

దివ్యాంగులకు

## వీపీఆర్ భరోసా




- కావలి నియోజకవర్గ దివ్యాంగులకు వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రై సైకిళ్ల పంపిణీకి సర్వం సిద్ధం
- కూటమి నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం
- 27న సమావేశానికి ముమ్మరంగా సాగుతున్న ఏర్పాట్లు
- హాజరు కానున్న ఎంపీ వేమిరెడ్డి, కావలి ఎమ్మెల్యే వెంకటకృష్ణారెడ్డి

నడవలేని స్థితిలో ఉన్న దివ్యాంగులకు భరోసానిస్తూ.. వారిలో ఆత్మ విశ్వాసం నింపేలా నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో చేపడుతున్న బృహత్తర కార్యం ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ల అందజేత కార్యక్రమం కావలి నియోజకవర్గానికి చేరుకుంది.

## సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :**

ఆత్మకూరులో మే 1న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆత్మకూరు పర్యటన సందర్భంగా.. శుక్రవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అధికారులతో కలిసి ముందస్తుగా ఏర్పాట్లు పరిశీలించారు. ఆత్మకూరు బీసీ బాలికల గురుకుల పాఠశాల వద్ద హెలీ ప్యాడ్, నారంపేట ఎంఎస్ఎంఈ పార్క్ వద్ద హెలిపాడ్ స్థలాలను, కార్యక్రమ ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు. ఆత్మకూరు నెల్లూరు పాలెం గిరిజన కాలనీలో పర్యటించి గిరిజనుల సమస్యలను మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి రామానారాయణ రెడ్డి విలేకర్లతో మాట్లాడారు. ఆత్మకూరు మెట్ట ప్రాంత యువత ఉజ్వల భవిష్యత్తు కోసం నారంపేట వద్ద ఎంఎస్ఎంఈ పార్కును ముఖ్యమంత్రి ప్రారంభిస్తారన్నారు. పారిశ్రామిక ప్రగతే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా 50 ఎంఎస్ఎం ఈ పార్కులను ఆత్మకూరు నుంచి సీఎం ప్రారంభిస్తారని ఆనం పేర్కొన్నారు. నారంపేట ఎంఎస్ఎంఈ పార్క్ వద్ద విద్యుత్, రోడ్లు, తాగునీరు మొదలైన మౌలిక వసతులు కల్పించి పెద్ద ఎత్తున పరిశ్రమల ఏర్పాటుకు శ్రీకారం చుట్టేందుకే ముఖ్యమంత్రి ఆత్మకూరులో పర్యటిస్తున్నారన్నారు.



-మిగతా 6లో

- నెల్లూరుపాలెం గిరిజన కాలనీలో పర్యటన
- పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం

పేదల ప్రయోజనాల విషయంలో

## రాజీవద్దు

- ఎక్కడ అన్యాయంగా జరిగినా పోరాడాలి
- ప్రజా సంఘాలకు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పిలుపు
- చెర్లోపల్లిలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ
- రూ.10 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు ప్రారంభం




పేదల ప్రయోజనాల విషయంలో రాజీవద్దని, ఎక్కడ అన్యాయంగా జరిగినా పోరాడాలని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు.



## ప్రతిభ కలిగిన విద్యార్థులకు కలెక్టర్ ప్రశంస

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

ఇంటర్మీడియట్, పదవ తరగతి ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ చూపిన జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ విద్యార్థినీ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ఆనంద్ మెమెంటో, ప్రశంసాపత్రం అందజేశారు. ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ ఎంపీసీ పరీక్షల్లో 961 మార్కులు సాధించిన నెల్లూరు సాంఘిక సంక్షేమ కేంద్ర ప్రభుత్వ హాస్టల్ విద్యార్థినిలు యాదల సంగీత, సీఈసీలో 927 మార్కులు సాధించిన బద్దిపూడి మేఘన, అలాగే పదవ తరగతిలో 574 మార్కులు సాధించిన వింజమూరు సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్ విద్యార్థిని నందిని, 568 మార్కులు సాధించిన ఉలవపాడు సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్ విద్యార్థిని కాజోల్ లక్ష్మి అగర్వాల్, 565 మార్కులు సాధించిన ఆత్మకూరు సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్ విద్యార్థి ఒంటేరు సాయిధనుష్

-మిగతా 2లో

## సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** అమరావతి రాజధాని నిర్మాణ పనులకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఆహ్వానించేందుకు శుక్రవారం ఢిల్లీ చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సాదర ఆహ్వానం పలికారు. ఇతర నాయకులతో కలిసి ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంలో సీఎంకు ఎంపీ వేమిరెడ్డి స్వాగతం పలికారు.

# దివ్యాంగులకు వీపీఆర్ భరోసా

- కావలి నియోజకవర్గ దివ్యాంగులకు వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రై సైకిళ్ల పంపిణీకి సర్వం సిద్ధం
- కూటమి నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం
- 27న సమావేశానికి ముమ్మరంగా సాగుతున్న ఏర్పాట్లు
- హాజరు కానున్న ఎంపీ వేమిరెడ్డి, కావలి ఎమ్మెల్యే వెంకటకృష్ణారెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నడవలేని స్థితిలో ఉన్న దివ్యాంగులకు భరోసానిస్తూ.. వారిలో ఆత్మవిశ్వాసం నింపేలా నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో చేపడుతున్న బృహత్తర కార్యం ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ల అందజేత కార్యక్రమం కావలి నియోజకవర్గానికి చేరుకుంది. ఈనెల 27న ఆదివారం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో.. కావలి నియోజకవర్గ ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించనుండగా.. అందుకు సంబంధించి అన్ని వసతులు కల్పిస్తున్నారు. సభా ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటికే సభా ప్రాంగణానికి ట్రై సైకిళ్లు చేరుకున్నాయి. అదేవిధంగా కావలి నియోజకవర్గస్థాయి తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నారు. ఏ రాజకీయ నాయకులు ఎన్నికల్లో గెలిచిన తర్వాత నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించిన దాఖలాలు లేవు. కానీ నెల్లూరు ఎంపీగా గెలిచిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి.. రాజకీయాల్లో సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి, తన పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఎమ్మెల్యేల సహాయ సహకారాలతో ఇప్పటికే కోవూరు, ఉదయగిరి, కందుకూరు, ఆత్మకూరు నియోజకవర్గాల్లో ఆత్మీయ సమావేశాలు నిర్వహించగా.. ప్రస్తుతం ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి సహకారంతో కావలి నియోజకవర్గ ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా జిల్లావ్యాప్తంగా దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందించే కార్యక్రమానికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్ని నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమ జరుగుతుండగా.. ఇప్పటికే ఉదయగిరి, ఆత్మకూరు, కోవూరు, కందుకూరు నియోజకవర్గాల్లో దివ్యాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు అందించారు. ప్రస్తుతం కావలి నియోజకవర్గంలో దాదాపు 160 మంది దివ్యాంగులకు గుర్తించి వారికి ట్రై సైకిళ్లు అందించనున్నారు. ఇప్పటివరకు ఆయా నియోజకవర్గాల్లో దాదాపు 650 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందించారు. కావలి నియోజకవర్గానికి సంబంధించి ట్రై సైకిళ్ల పంపిణీ, ఆత్మీయ సమావేశం ఈనెల 27న ఆదివారం ఉదయం 10 గంటలకు కావలి పట్టణంలోని విశ్వోదయ ఇంజనీరింగ్ కాలేజ్ పక్కన ఉన్న గ్రౌండ్ నందు నిర్వహిస్తున్నారు. సమావేశానికి సంబంధించి ముమ్మర ఏర్పాట్లు జరుగుతుండగా.. షామియానాలు ఏర్పాటు చేస్తున్నారు. ఎండ నుంచి రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ట్రై సైకిళు పంపిణీకి, ఆత్మీయ సమావేశానికి వేర్వేరుగా వేదికలు నిర్మిస్తుండగా.. సమావేశాలకు వచ్చే వారి కోసం ప్రత్యేకంగా భోజన వసతి కల్పిస్తున్నారు. ట్రై సైకిళ్ల లబ్ధిదారులకు ఉదయం టిఫిన్ కూడా అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

## ప్రతిభ కలిగిన విద్యార్థులకు కలెక్టర్ ప్రశంస

(మొదటి పేజీ తరువాయి)

తదితరులకు జిల్లా కలెక్టర్ తమ ఛాంబర్‌లో ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారిని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఇదే ఒరవడి కొనసాగించి భవిష్యత్తులో మంచి చదువులు చదువుకొని జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ వారికి ఆశీస్సులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి శోభారాణి పాల్గొన్నారు.

## మలేరియా అంతం మనతోనే సాధ్యం

### డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుజాత



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం ఆధ్వర్యంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుజాత నేతృత్వంలో మలేరియా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ సంతపేట నుండి గుప్తా పార్కు వరకు సాగింది. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుజాత మాట్లాడుతూ.. మలేరియా అంతం మనతోనే సాధ్యం అనే నినాదంతో ప్రజలందరూ చురుగ్గా సహకరించాలన్నారు. మలేరియా వ్యాధి ఎనాఫిలిస్ ఆడ దోమకాటు ద్వారా వ్యాప్తి చెందుతుందని, దాని వల్ల చలి, వాంతులు, వణుకు, తీవ్రమైన జ్వర లక్షణాలు ఉత్పన్నమవుతాయని చెప్పారు. దోమ కాటుకు 8 నుండి 12 రోజుల్లో లక్షణాలు బయటపడతాయని, అలాంటి సమయంలో వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి పరీక్షలు చేయించుకుని చికిత్స తీసుకోవాలని సూచించారు. మలేరియా నివారణ, నియంత్రణ-నిర్మూలన కోసం ప్రభుత్వ ఆరోగ్యశాఖ నిబద్ధతతో పని చేస్తోందని, ప్రజలు సహకరిస్తే 2030 నాటికి దేశంలో మలేరియాను పూర్తిగా నిర్మూలించవచ్చన్నారు. అనంతరం జిల్లా మలేరియా అధికారిణి హుస్సేనమ్మ మాట్లాడుతూ.. మలేరియా నిర్మూలన మన చేతిలోనే ఉంది.. ప్రజల్లో మార్పు రావాలి.. మనకు ఉన్న వనరులతో, ఉత్తేజంతో ముందుకు సాగాలి.. అని పిలుపునిచ్చారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, దోమలు కుట్టకుండా, వాటి వృద్ధిని అడ్డుకోవాలని సూచించారు. సహాయ మలేరియా అధికారి నాగార్జునరావు.. ఇంటి పరిసరాలలో దోమల లార్వా పెరుగుదల, వాటి నిర్మూలన విధానాలను ప్రదర్శన ద్వారా వివరించారు. కార్యక్రమంలో ఏడీఎంహెచ్‌ఓ షేక్ ఖాదర్ వలీ, పీఎల్. దయాకర్, డెమో కనకరత్నం, అసిస్టెంట్ మలేరియా అధికారి నాగార్జునరావు, జిల్లా పీఎంపీ నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, తదితర అధికారులు, మలేరియా సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతుల ప్రకారమే భవన నిర్మాణాలు జరిగేలా పర్యవేక్షించండి



కమిషనర్ వైఓ నందన్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ వారాంతపు సమీక్షలో భాగంగా టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అనుమతులకు విరుద్ధంగా నగరంలో నిర్మించిన అన్ని భవనములకు చార్జిషీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. చార్జిషీట్ల దాఖలా అనంతరం తీసుకోవాల్సిన చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. ప్రధాన డ్రైన్ కాలువలపై ఎలాంటి ర్యాంపులు, మెట్లు తదితర నిర్మాణాలు జరగకుండా పర్యవేక్షించాలని, డ్రైను కాలువల పూడికతీత పనులకు అటువంటి నిర్మాణాలు అడ్డంకిగా మారకుండా పర్యవేక్షించాలని సూచించారు. నగరవ్యాప్తంగా పోస్టర్లు, ఫ్లెక్సీలు లేకుండా పర్యవేక్షించాలని, అనుమతులు లేని ప్రచార సామాగ్రిని వెంటనే తొలగించాలని కమిషనర్ ఆదేశించారు. అదేవిధంగా నగరంలో నెల్లూరు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం వారి అనుమతుల ప్రకారమే భవనాల నిర్మాణం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని, నిర్మాణాలను పిల్లర్ల స్టేజిలోని గుర్తించి అనుమతుల ప్రకారం నిర్మించనిచో వెంటనే నిర్మాణ పనులను నిలుపుదల చేయవలసినదిగా ఆదేశించారు. ట్రాఫిక్‌కు అడ్డంకిగా రోడ్లపై, వీధులలో ఉన్న నిరుపయోగమైన వాహనాలను పోలీసు వారి సహాయంతో వెంటనే తొలగించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో సిటీ ప్లానర్ పద్మజ, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వేణు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పేదల ప్రయోజనాల విషయంలో రాజీవద్దు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** పేదల ప్రయోజనాల విషయంలో రాజీవద్దని, ఎక్కడ అన్యాయంగా జరిగినా పోరాడాలని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రజా సంఘాలకు పిలుపునిచ్చారు. శుక్రవారం మనుబోలు మండలం చెర్లోపల్లిలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ, రూ.10 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఆయనకు చెర్లోపల్లివాసులు ఆత్మీయ ఆహ్వానం పలికారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అలాగే రూ.10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెర్లోపల్లి యవత, విద్యావంతులందరూ కలిసి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎక్కడైనా ఎస్సీ, ఎస్టీలు, బీసీలు, పేదలకు అన్యాయం జరిగితే మీరంతా అండగా నిలవాలన్నారు. వైసీపీ పాలనలో జిల్లాలో ఇద్దరు అమాయక





దళితులు అకారణంగా ప్రాణాలు కోల్పోయారన్నారు. మర్రిపాడులో ఇద్దరు దివ్యాంగులు పోలీసుల వేధింపులతో ప్రాణాలు విడిచారన్నారు. అలాంటి ఘటనలు జరిగినప్పుడు దళిత సంఘాల నాయకులు ముందుకు రాకపోవడం బాధాకరమన్నారు. ఉదయగిరి నారాయణ, దుగ్గిరాల కరుణాకర్ ప్రాణాలు కోల్పోయిన సమయంలో తాను ఢిల్లీ వెళ్లి జాతీయ ఎస్సీ కమిషన్‌ను కలిశానన్నారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు ఊరుకోలేదన్నారు. మర్రిపాడులో దివ్యాంగుల మృతికి కారణమైన ఎస్ఐపై డీజీపీకి ఫిర్యాదు చేసి సస్పెండ్ చేయించానని గుర్తు చేశారు. సర్వేపల్లిలో గిరిజనులకు చెందిన 6.21 ఎకరాలను పెద్ద రెడ్లు కబ్జా చేస్తే సంఘాలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. వావిలేటిపాడులో 7మంది దళితులకు చెందిన రూ.30 కోట్లు విలువ చేసే ఐదు ఎకరాల భూమి ఓ పెద్ద మనిషి కబ్జా చేస్తే తాను పోరాటం చేసి బాధితులకు ఇప్పించానన్నారు. పేదల హక్కుల కోసం ప్రజా సంఘాలు పోరాడాలి.. వారికి అండగా తాను ఉంటాను.. ఈ విషయంలో రాజీ ప్రసక్తే లేదన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చడంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ముందుంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలును జగన్‌రెడ్డి ఆపేశారని, దళితుల ఆర్థికాభివృద్ధికి దోహదపడే ఎస్సీ కార్పొరేషన్‌ను మూతవేసినా ఎవరూ స్పందించలేదన్నారు. హక్కుల కోసం పోరాడటానికి అందరూ సిద్ధంగా ఉండాలని, ప్రతి ఒక్కరిలో చైతన్యం రగలాలని సూచించారు. కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీపీఎస్ సెంటర్లో మొదలైన మాజీ ఎమ్మెల్యే సమావేశం

## నూతన ఉత్సాహంతో వైసీపీ కార్యకర్తలు



**కావలి, మేజర్‌న్యూస్ :** ఇటీవల జమ్మూ కాశ్మీర్ ఉగ్ర దాడిలో బలైన సోమిశెట్టి మధుసూదన్ రావు భౌతికకాయాన్ని చెన్నై నుంచి కావలికి తీసుకు వచ్చే క్రమంలో మాజీ ఎమ్మెల్యే దగ్గరుండి ఆ పార్థివ దేహాన్ని మో సుకుని వారి గృహానికి రాత్రిపూట చేర్చడం జరిగింది. ఈ విషయం కావలి పట్టణ ప్రజల్లో ఒక ఆలోచన మొదలైంది. 'ప్రభుత్వాలు ఎన్నో వస్తుంటాయి పోతుంటాయి కానీ మనుషులు శాశ్వతం' అని రుజువు చేసుకున్న మాజీ శాసనసభ్యులు తనుకు అవసరం లేనప్పటికీ, అధికారంలో లేనప్పటికీ విషయం తెలుసుకొన్న రామిరెడ్డి బెంగుళూరు నుంచి హుటాహుటిన పార్థివ దేహాన్ని అధికారులతో కలిసి తీసుకురావడం కావలి పట్టణంలోనే చర్చిని యాంసంగా మారింది. అధికార పార్టీ డిప్యూటీ సీఎం రావడం పార్థివ దేహానికి పుష్ప గుచ్చులు వేయడం, అనంతరం మంత్రులు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పరామర్శించడం, అలాగే ప్రభుత్వాధికారులైన కలెక్టర్, సూపర్డెంట్ ఆఫ్ పోలీస్, మిగతా సిబ్బంది కలసి కుటుంబానికి జరగాల్సిన ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది. అధికారంలో లేకపోయినప్పటికీ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తను చేసిన పనికి కావలి పట్టణ ప్రజలు ఫిదా.. అవ్వడం, మరుసటి రోజు అంటే శుక్రవారం ఉదయం స్థానిక బీపీఎస్. సెంటర్లో మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ఉన్నాడని తెలుసుకొని ఆయన అభిమానులు అక్కడికి రావడం, అనుచరులతో కలిసి కొద్దిసేపు సరదాగా మాట్లాడం ఆ ప్రదేశం అంతా ఒక పండుగ వాతావరణం నేలకొంది. వచ్చినవారు పాత, కొత్త విశేషాలు చర్చిం చుకోవడం, అనంతరం అక్కడికి వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడంతో కావలిలోమరల వైసిపి కార్యకర్తలకు నూతన ఉత్సాహం వచ్చినట్లు, ఇక్కడి పరిస్థితులను బట్టి చూస్తుంటే తెలుస్తుంది.

కావలి పట్టణ ప్రజలు ఉగ్రవాద కాల్పుల్లో మరణించిన తర్వాత కావలిలో మసుదన్ రావు ప్లెక్సీలు మాజీ ఎమ్మెల్యే వేయించడం మధుసూదన్ కుటుంబంకు తను అందించిన సేవలను కావలి పట్టణ ప్రజలు గమనిస్తూనే ఉన్నారుఅని ప్రజలు అనుకోవడం. ఈ విషయం చనిపోయిన మధుసూదన్ రావు బంధువులు కూడా చర్చించుకోవడం విశేషం, పట్టణంలో రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి చక్రం తిప్పుబోడుతున్నట్లు సమాచారం. కార్యకర్తలు కూడా 'మేము సిద్ధం' అని వారు కూడా నిండు ఉత్సాహంతో ఉరకలు వేస్తున్నారు. మరి రాబోయే మున్సిపల్, పంచాయితీ ఎన్నికల్లో ప్రజలు ఏ విధంగా తీర్పు తీర్చబోతున్నారు. ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వంలో ప్రజలు అసంతృప్తిలో ఉన్నట్లు సమాచారం ఈ సమావేశంలో టీడీపీ వారు కూడా ఉండడం విశేషం. కావలి తెలుగుదేశం పార్టీలో నాయకులు, కార్యకర్తలు కొంత అసంతృప్తి ఉన్నట్లు కూడా సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల్లోప్రజలు ఎటువైపు మొగ్గు చూపుతారు అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఇటు అధికార పార్టీ, ప్రతిపక్షం ఇద్దరు ఒక బలమైన సామాజిక వర్గానికి చెందిన వారు కావడం ఆర్థికంగా, అంగబలం ఉన్నవారు. మరి ప్రజలు ఎటువంటి తీర్పు ఇవ్వబోతున్నారని విశ్లేషకులు ప్రశ్న.

# శ్రీఅభయాంజనేయ స్వామి ప్రతిష్ట మహోత్సవం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పాతూరు నందు వేంచేసియున్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి 22వ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శుక్రవారం స్వామివారికి ఉదయాన్నే పాలాభి షేకం జలాభిషేకం పంచామృత అభిషేకం కార్యక్రమాలు జరిపించారు. తదుపరి ఆకు పూజ ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపించారు. స్వామివారి మొదట ప్రతిష్ట మహోత్సవాన్ని చిరుమామిళ్ల తిరుపాల్ నాయుడు సుజాత దంపతులు జరిపించారు. అప్పటినుండి స్వామివారికి పూజా ధూప దీప నైవేద్యాలు సమర్పిస్తూ వస్తున్నారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా గంగిరెడ్డిపాలెం భజన బృందంచే కోలాట ప్రదర్శన నిర్వహించారు. సాయంత్రం స్వామివారి నీ సర్వాంగ సుందరంగా అలంకరించి రథంపై అధిష్టింపజేసి గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు స్వామివారికి కాయ కర్పూరం చెల్లించారు. స్వామి వారి కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఉదయాన్నే అభిషేకములు ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహిస్తామని నిర్వహణ కమిటీ తెలియజేశారు. మధ్యాహ్నం గొప్ప అన్నదాన కార్యక్రమం జరుగుతుందని, భక్తాదులు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు. శ్రీ అభయాంజనేయ స్వామి వారి భక్త బృందం పర్యవేక్షిస్తున్నారు.

# బీసీ నేత సుభాష్ యాదవ్ జాయింట్ కలెక్టర్‌కి వినతి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రపదేశ్ రాష్ట్ర ప్రభుత్వం బీసీ మహిళలకు ఆర్థిక చేయూతనిచ్చే ఉద్దేశంతో కుట్టుమిషన్‌లు ఇచ్చి టైలరింగ్ నేర్పించడం కోసం ప్రైవేట్ అజెన్సీలకు కేటాయించిన 100 కోట్ల నిధుల దూర్వినియోగం జరిగిందని బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మద్దులూరు సుభాష్ యాదవ్ తెలియజేశారు. శుక్రవారం ఆయన నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం బీసీ మహిళలకు ఆర్థిక చేయూతనిచ్చే ఉద్దేశంతో టైలరింగ్ శిక్షణ ఇచ్చి కుట్టు మిషన్లు పంపిణీ చేసే విధంగా కార్యక్రమం నిర్వహించి వంద కోట్ల రూపాయలు నిధులు కేటాయించిందని అవి మూడు ప్రైవేటు ఏజెన్సీలకు అందజేయడం జరిగిందని ఆ ఏజెన్సీలు రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకి, ఆశయాలకు తూట్లు పొడుస్తూ ఎక్కడ కూడా కుట్టు మిషన్ కేంద్రాలు సరైన విధంగా నడపడం లేదని, కనీసం బీసీ మహిళలకు ఎక్కడ కూడా ఇప్పటివరకు ఈ పథకం ఉందని ఏజెన్సీలు కనీసం అవగాహన సదస్సులు ఏర్పాటు చేయలేదని ఆయన తెలియజేశారు. జాయింట్ కలెక్టర్ ఈ విషయంపై వెంటనే విచారణ జరిపి ఈ యొక్క ఏజెన్సీలను బ్లాక్ లిస్టులో పెట్టాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాల ఆధ్వర్యంలో ప్రజా సంఘాల కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాషన్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల హరీష్, రాష్ట్ర నాయకులు రాచూరు మురళి కృష్ణా యాదవ్, జమ్మళ్ళ లక్ష్మీకాంత్ యాదవ్, జిల్లా విద్యార్థి నాయకుడు కువ్వాకొల్లి వెంకట్ సాయి యాదవ్ పాల్గొన్నారు.

## పంచాయతీలో పగలే వెన్నెలాయే



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలోని సైదాపురం పంచాయతీ పరిధిలో హాస్పిటల్ సర్కిల్ వద్ద బస్టాండ్ సెంటర్లో పట్టపగలే పంచాయతీ వీధి స్తంభాలకు దీపాలు వెలుగుతున్న దృశ్యం సైదాపురం గ్రామ పంచాయతీ సిబ్బంది పర్యవేక్షణ లోపంతో, వీధి దీపాలు రాత్రింబవళ్ళు వెలుగుతూనే ఉన్నాయి. దీని వల్ల విద్యుత్ వృధాగా ఖర్చు అవుతుందని గ్రామ ప్రజల ఆవేదన వ్యక్తపరుస్తూ దీనికి కారణం గ్రామ పంచాయతీ సిబ్బంది పర్యవేక్షణ లోపమా లేక విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమా దీనికి కారణం.వీధి దీపాలను సమయానికి తగ్గట్టుగా ఆన్/ఆఫ్ చేయాలని, గ్రామ పంచాయతీ సిబ్బంది పర్యవేక్షణను మెరుగుపరచాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉదయగిరిలో నిరసన ర్యాలీ




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** కశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడులను నిరసిస్తూ ఉదయగిరి పట్టణంలో శుక్రవారం రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో నినాదాలతో కూడిన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా రంగనాయకులస్వామి ఆలయం నుంచి పంచాయతీ బస్టాండ్ సెంటర్ వరకు నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్రెడ్డి మాట్లాడుతూ.. ఉగ్రవాదులది పిరికిపంద చర్య అన్నారు. మానవత్వం లేని మనుషులు చేసే ఈ దుశ్చర్యను యావత్ భారత దేశం ఖండిస్తుందన్నారు. ఉగ్రవాదుల ఆగడాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సైతం గట్టి చర్యలు చేపట్టిందన్నారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక, రాజకీయ పార్టీల నాయకులు, పట్టణవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బత్తాయి రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** వేసవి ఉష్ణోగ్రతలు అధికంగా ఉండడంతో బత్తాయి రైతులు యాజమాన్య పద్ధతులు, తగు సంరక్షణ చర్యలు చేపట్టా లని ఉద్యాన శాఖ అధికారిని జయశ్రీ పేర్కొన్నారు. శుక్రవారం మండలం లోని దాసరపల్లి అప్ప సముద్రం గ్రామాలలో సాగులో ఉన్న బత్తాయి తోటలను పరిశీలించారు. అనంతరం స్థానిక రైతు సేవా కేంద్రంలో రైతులతో సమీక్షించి తగు సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వేసవిలో చెట్లకు నీటి తడువులు అధికంగా ఇవ్వాలన్నారు. రైతులు తమ పొలాల్లో పంట కుంటలను తప్పనిసరిగా తవ్వుకోవాలన్నారు. ఉద్యాన శాఖ ద్వారా అమలయ్యు పథకాలను వివరించారు. వేరుకుళ్ళు బంక బెరడు తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతులు నారపరెడ్డి సయ్యద్ గౌస్ మొహిద్దిన్ విహెచ్ శేఖర్ రైతులు పాల్గొన్నారు.

## మలేరియా పట్ల అప్రమత్తంగా ఉండాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మలేరియా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి శివ కల్పన శుక్రవారం జాతీయ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా ఉదయగిరి పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ.. మలేరియా ఆడ దోమ అనాఫిలిస్ కాటు ద్వారా వ్యాపిస్తుందన్నారు. చలిజ్వరం తలనొప్పి చెమటలు పట్టడం తదితరు లక్ష ణాలు ఉంటే వైద్యులను సంప్రదించాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరి సరాల పరిశుభ్రత పాటించాలన్నారు ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాల న్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి నౌషాద్ సిహెచ్ఓ శివకుమారి, హెచ్ఈ వెంకటసుబ్బయ్య, పర్యవేక్షకులు భోగ్యం వెంకటేశ్వర్లు, అంకమ్మ, చెన్నయ్య, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వితంతు పింఛన్లకు దరఖాస్తు చేసుకోండి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్ల మేరకు మండలంలో వితంతు పింఛన్ల కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీ వో అప్పాజీ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 2023 డిసెంబర్ ఒకటి నుంచి 2024 అక్టోబర్ 31వ తేదీ వరకు పింఛన్ తీసుకుంటూ మరణించిన కుటుంబ యజమాని స్థానంలో వారి భార్యకు వితంతు పింఛన్ మంజూ రు చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 29వ తేదీ లోపు సంబంధిత పత్రాలతో సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

# మైనింగ్ మాఫియా గుప్పెట్లో అధికార యంత్రాంగం

## దళితులకు భూ యాజమాన్య హక్కు కల్పించండి




సైదాపురం, మేజర్‌న్యూస్ : సైదాపురం మండల కేంద్రంలోని అఖిలభారత రైతుకుల సంఘం నాయకులు తహసిల్దార్ కార్యాలయం వద్ద ఐదు రోజులు పాటు ధర్నా నిర్వహించిన అధికారుల నుండి ఎటువంటి స్పందన లేకపోవడంతో తాసిల్దార్ కార్యాలయం ముట్టడించారు. ఊటుకూరు పంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 356 359 గల తొలగించి దళితులకు ఇతర పేదలకు పంచి భూమి హక్కు కల్పించాలని డిమాండ్ చేస్తూ వెంకటకృష్ణ మైనింగ్ కాలపరిమితి 16/08/2003 నుండి 15/08/2023 అయిపోయినది. స్థానిక ప్రజలు మా ఊర్లో మైనింగ్ లీజులు ఇంకా వద్దు ఇవ్వద్దని, దళిత గిరిజనుల పై పెట్టిన కేసులను ఎత్తేయాలని స్థానికులకు లేని భూమి హక్కు, బయట వారికి వందలు ఎకరాలు ఎక్కడి నుండి వచ్చిందని, అఖిలభారత రైతుకుల సంఘం నాయకులు పోలయ్య డిమాండ్ చేస్తూ స్థానికులకు భూమి యొక్క కల్పించలేని అధికారులు బయటి వారికి వందల ఎకరాలు మైనింగ్ లీజులు చేయడంలో అతి ఉత్సాహం చూపిస్తున్నారు. అధికారుల తీరు మైనింగ్ మాఫియాకు కొమ్ముకాస్తున్నారని అంటూ ప్రజలు తమ ఆవేదన వ్యక్తపరిచారు. అనంతరం ర్యాలీ నిర్వహించి భూమిలేని వారికి భూమి హక్కు కల్పించాలని తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. మండల తహసిల్దార్ దళితులకు న్యాయం చేయకపోగా పోలీసుల ద్వారా ధర్నాను భంగం కలిగించారని ప్రజలు తమ ఆవేదన వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమైక్య జిల్లా అధ్యక్షులు కె.రమేష్, ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు బి.మమత, ఎ.నాగమణి, ఎం.వెంకరమణమ్మ, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు, పి.కోటయ్య, పి.శ్రీను, ఎ.హరిబాబు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## హిందువులను లక్ష్యంగా పాక్ ఉగ్రవాదులు

# కాల్పులు జరిపారని విలపిస్తున్న మృతుల కుటుంబ సభ్యులు




నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ : మృతులలో ముస్లింలు అధికమని సామాజిక మాధ్యమాలలో పేర్లను కొందరు సర్క్యులేట్ చేయడం అంతర్జాత ప్రమాదకరమనీ బిజెపి నేత మిడతల రమేష్ పేర్కొన్నారు. నెల్లూరులో ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి నివాళులర్పించిన అనంతరం ప్రకటన విడుదల చేశారు. సింధు జలాలు ఆపితే మోడీ శ్వాస ఆపుతామని. కాశ్మీర్ నదులలో హిందువుల రక్తం పారిస్తామని లష్కరే తాయిబా చీఫ్ బహిరంగ సభలో హెచ్చరికలు జారీ చేశారు. మృతుల కుటుంబ సభ్యులు మతం అడిగి కాల్చివేశారని బొట్టు ఉందని చంపారని కురాన్ వ్యాఖ్యలు చెప్పలేదని చంపేరని, కుటుంబ సభ్యులు విలపిస్తు ఉన్నారు. ఈ పరిస్థితుల్లో ఉగ్రవాద కాల్పుల్లో మరణించిన వారిలో ముస్లింలు ఎక్కువ మంది ఉన్నారని తెలుగు రాష్ట్రాలలోనీ సామాజిక మాధ్యమాలలో చక్కర్లు కొడుతున్నాయి. నేవీ అధికారి వినయ్ నర్వాల్ మృతదేహం వద్ద అతని భార్య విలపిస్తున్న దృశ్యం భారత ప్రజల హృదయాలను కలిచివేస్తే ఆమె ఘాటర్ చేత చంపించిందనే వ్యాఖ్యలు మన దేశంలో వారు చేయడం ఆందోళన కలిగిస్తుంది. సోషల్ మీడియా పోస్టింగ్‌ల ద్వారా దేశ ప్రజలకు తప్పుడు సంకేతాలు పంపుతున్న వారిపై ఇంటెలిజెన్స్ అధ్యయనం చేయాలని రమేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నరాల సుబ్బారెడ్డి, సమాధి శ్రీనివాస్ యాదవ్, వెంట రామమోహన్, కృష్ణ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తగిన జాగ్రత్తలు వహించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

వింజమూరు, మేజర్‌న్యూస్ : ప్రస్తుతం వేసవి తాపం ఎక్కువగా ఉండటంతో తగిన జాగ్రత్తలు వహించి తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని వింజమూరు తహసిల్దార్ ఎస్కె హమీద్ తెలిపారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం పాఠశాలలో వేసవి సెలవులు ఉన్నందున విద్యార్థులు యువత ఉత్సాహంతో చెరువులు, బావులు దగ్గరకు వెళ్లడం జరుగుతుందన్నారు. చెరువులు కుంటలలో ఇటీవల గ్రావెల్ కోసం త్రవ్విన గుంటలు లోతుగా ఉంటాయని అవి కనిపించకుండా ఉన్నందున అందులో పడే ప్రమాదం ఉంటుందని ఆయన తెలిపారు. కావున ముఖ్యంగా విద్యార్థులు ఇంటి నుండి బయటకు వెళ్లకుండా లోపలే ఉంటూ తగినటువంటి జాగ్రత్తలు వహిస్తూ ఉండాలన్నారు. ఈతకు వెళ్లడం సరదా కోసం బైకులు తీసుకుని తిరగడం ఇలాంటి పరిస్థితుల్లో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయని కనుక జాగ్రత్తలు వహించి ఇళ్లలోనే ఉండాలన్నారు ప్రస్తుతం పట్టణంలో కంప్యూటర్ కోచింగ్ సెంటర్లు భాషా నైపుణ్య శిక్షణ సంస్థలు ఉపాధి కల్పన శిక్షణ సంస్థలు తదితరాలుగా ఉన్నాయని అందులోకి వెళ్లి వాటిలో శిక్షణ పొందినట్లయితే ఉపాధి పొందగలిగే అవకాశం ఉంటుందన్నారు తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకున్న వారవుతారన్నారు. విద్యార్థులు పొలాలకు వెళ్లకుండా ఉండాలన్నారు. పొలాలకు వెళ్లినట్లయితే పొలాల యజమానులు సాగునీటి కోసం బోర్లు వేసి ఉంటారని ఆ బోరుబావులకు మూతలు ఉండవని అలాంటి పరిస్థితుల్లో బోరు బావుల్లో పడిపోయే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత రెండు మూడు రోజులు రిస్క్యూ ఆపరేషన్‌లని తదితరాలుగా పడాల్సిన బాధలు ఉంటాయన్నారు. కావున పొలాలు యజమానులు కూడా చెడిపోయిన బోరుబావులను శిథిలం చేయడమా లేక మూసి వేయడమా చేయాలన్నారు. కాబట్టి వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో బయటకు వచ్చేటప్పుడు తలకు తువాలు గానీ టోపీ గాని పెట్టుకుని రావాలన్నారు. కాబట్టి పరిస్థితులను బట్టి జాగ్రత్తలు వహించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. దాతలు స్పందించి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి. వేసవి తాపం ఎక్కువైనందున వింజమూరుకు వచ్చే వివిధ ప్రాంతాల ప్రజల



దాహార్తిని తీర్చేందుకు దాతలు ముందుకు వచ్చి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు రకరకాల పనులపై వచ్చే ప్రజలు ఎండ తాపానికి దాహం తీర్చుకునేందుకు డబ్బులు ఖర్చు చేయాల్సి ఉంటుందని అలాంటి ప్రయాస వారికి లేకుండా చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లయితే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు కనుక దాతలు స్పందించి చలివేంద్రాలు ఏర్పాటు చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## మట్టి నమూనాలు సేకరణపై రైతులకు అవగాహన



వెంకటాచలం, మేజర్‌న్యూస్ : వెంకటాచలం మండలానికి చెందిన కంటేపల్లి గ్రామంలో శుక్రవారం మట్టి నమూనాలు సేకరణపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయ అధికారి డి. హరి కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మట్టి నమూనాలను సేకరించడం ద్వారా భూసార పరీక్షలు నిర్వహించి, తగిన రసాయన ఎరువుల మోతాదును నిర్ధారించుకోవచ్చని అన్నారు. ఈ విధంగా ఎరువుల వినియోగాన్ని సమర్థవంతంగా చేసుకోవచ్చని, తద్వారా రైతుల పెట్టుబడి ఖర్చులు తగ్గిపోతాయని పేర్కొన్నారు. అలాగే ఖరీఫ్ సీజన్‌లో కేఎన్ఎం 1638, కేఎన్ఎం 733 ఎన్ఎల్ఆర్ 34449, ఎన్ఎల్ఆర్ 3358 వంటి వరి రకాల సాగుకు అనుకూలమని సూచించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు అభిషేక్, గ్రామబృతులు నంద కిషోర్, మందల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు. రైతులు ఈ కార్యక్రమానికి విశేష స్పందన చూపారు.

## మధుసూదన్ రావు కుటుంబానికి ఎల్ఐసి బీమా అందించిన అధికారులు



కావలి, మేజర్‌న్యూస్ : ఇటీవల జమ్మూ కాశ్మీర్లో ఉగ్ర దాడికి బలిహిన మధుసూదన్ రావు కుటుంబ తల్లిదండ్రులకు జీవంసి పాలసీ భారతీయ జీవిత బీమా సంస్థ కావలి బ్రాంచ్ వారు డెత్ క్లెయిమ్మొత్తం 10,74,920 రూపాయలు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ నెల్లూరు డివిజన్ మార్కెటింగ్ మేనేజర్ కే.రామకృష్ణయ్య శుక్రవారం వారి నామిని అయిన తండ్రికి అందజేశారు. డెత్ సర్టిఫికెట్, కావాల్సిన ఫార్మాలిటీస్ లేకుండా కేవలం న్యూస్ చానల్స్, న్యూస్ పేపర్ ఆధారంగా క్లైమ్ చేయబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ డివిజన్ అధికారి జి.ప్రసాదరావు, కావలి ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ ఏ.బాలాజీ బాబు అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఎం.శ్రీనివాసరావు, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఫిష్ పాండు పనులను పరిశీలించిన ఏపీఓ



వింజమూరు, మేజర్‌న్యూస్ : వింజమూరులోని ఉత్తర హరిజనవాడ ప్రాంతంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులలో భాగంగా జరుగుతున్న ఫిష్ పాండ్ పనులను ఏపీఓ సుభాషిని పరిశీలించారు. ఉపాధి హామీ శ్రామికుల మస్టర్ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉపాధి హామీ శ్రామికులు ఉదయాన్నే ఆరు గంటలకు పనులకు వెళ్లి 10 గంటల వరకు పనులు చేయాలని తెలిపారు. నిర్దేశించిన సమయం వరకు పనిచేస్తున్నట్లయితే 307 రూపాయలు కూలి వస్తుందని తెలిపారు. నిర్దేశించిన కొలతల ప్రకారం పనులు చేయాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట క్షేత్ర సహాయకులు చంద్రశేఖర్ ఉన్నారు.

# మొక్కజొన్న సాగు.. దిగుబడి బాగు

### అధిక దిగుబడి సాధించిన సన్నాల



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** రైతు ఏదైనా పంట సాగు చేసేటప్పుడు ఎంచుకునే వంగడాలు మేలైనవిగా ఉండాలి. నాణ్యమైన విత్తనాలను ఎంచుకొని పంట సాగు చేసినట్లయితే అధిక దిగుబడులు పొందేందుకు వీలుగా ఉంటుంది. అలా కాకుండా దుకాణం వారు ఇచ్చిన విత్తనాలను తీసుకెళ్లి సాగు చేసినట్లయితే పంట లేకపెట్టుబడి రాక ఎంతో ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు ఏర్పడతాయి. కావున రైతులు ముందుగా విత్తనాలు ఎంచుకునేటప్పుడు ఏ కంపెనీ విత్తనాలు మంచి పంటను ఇస్తాయో తెలుసుకొని ఆ పంట ఆ విత్తనాలను తీసుకోవాలి అప్పుడే అనుకున్న పంట దిగుబడిని పొందేందుకు వీలుంటుంది. ఈ నేపథ్యంలోనే వింజమూరు మండలం ఏ కిస్తీపురం పంచాయతీ చింతలపాలెంకు చెందిన సన్నాల వెంకటేశ్వర్లు ఈ సంవత్సరం మొక్కజొన్న పంట వేయాలని ఆలోచించి వ్యవసాయాధికారులను సంప్రదించాడు. స్థానిక వ్యవసాయ సహాయక సంచాలకులు ఎన్.రామిరెడ్డిని కలిసి విషయాన్ని తెలియజేసి ఆయన సలహాలను పాటించాడు. నవయుగ సీడ్స్ వారి విరాట్ రకానికి చెందిన మొక్కజొన్న విత్తనాలను తీసుకెళ్లి పంట సాగు చేశాడు. ఈ పంట సరైన క్రమంలో సరైన పద్ధతిలో సాగుచేసి అధిక దిగుబడులను పొందాడు. తమకున్న రెండు ఎకరాలలో వేసిన పంట సుమారు 90 క్వింటాళ్ల మొక్కజొన్నలను పండించాడు. క్వింటాలుసుమారు 2250 వంతున 90 క్వింటాలను అమ్మకం చేసాడు తమ పెట్టుబడులు పోను అధికలాభాన్నీ ఆర్జించాడు దీంతో అతను ఎంతో సంతోషాన్ని పొందాడు మిగిలిన రైతులకు కూడా సలహాలను అందజేశాడు ఆయన పండించిన పంటను వ్యవసాయాధికారులు క్షేత్ర సందర్శన గావించి సంతోషం వ్యక్తం చేశారు.

**ఒక ఎకరాకు ఖర్చు :** మొక్కజొన్న పంట ఒక ఎకరా సాగు చేయాలంటే దుక్కి దున్నడం నుండి విత్తనం వేసే వరకు కూలీలతో కలిపి పంట పూర్తయ్యే వరకు సుమారు 40వేల రూపాయలు ఖర్చవుతుందని వెంకటేశ్వర్లు తెలిపారు. రెండు ఎకరాలలో 80వేల రూపాయలు ఖర్చులు పోను లక్ష రూపాయలకు పైగా ఆదాయాన్ని పొందినట్లు ఆయన తెలిపారు. కావున అదును చూసి విత్తనాన్ని మేలైన రకాన్ని ఎంచుకొని పంట సాగు చేసినట్లయితే రైతు నష్టపోకుండా ఉంటాడని ఆయన సలహా ఇచ్చాడు.

# అంతర్జాతీయ మలేరియా దినోత్సవ కార్యక్రమం




**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం అనేది ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25న అంతర్జాతీయ ఆచారంగా జరుపుకోవడం జరుగుతుందని డాక్టర్ శ్రావణి తెలిపారు. ఈ కార్యక్రమం మలేరియా నియంత్రించడానికి ప్రపంచ ప్రయత్నాలను గుర్తిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా 106 దేశాల్లో 3.3 బిలియన్ల మంది ప్రజలు మలేరియా ప్రమాదంలో ఉన్నారు 2012లో మలేరియా 627,000 మరణాలకు కారణమైందని అంచనా ఎక్కువగా ఆఫ్రికన్ పిల్లలలో ఆసియా లాటిన్ అమెరికా, కొంతవరకు మధ్య ప్రాచ్యం, ఐరోపాలోని కొన్ని ప్రాంతాలు కూడా మలేరియా బారి నుండి ప్రభావితం అయ్యాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ లోని అన్ని సభ్య దేశాలు కలిసి ఏప్రిల్ 25న ఫ్రీక్వెన్సీ వార్షిక ఆఫ్రికా మలేరియా స్మరించుకునేందుకు జరుపుకున్న ప్రయత్నాల నుండి ప్రపంచ మలేరియా దినోత్సవం నిర్వహించడం జరిగిందని డాక్టర్ జనార్ధన్ తెలిపారు. మండల ప్రజలు ప్రతి ఒక్కరు కూడా కాచి చల్లార్చిన నీరు తాగాలని నీరు నిలవ లేకుండా చూసుకోవాలని దోమలు వచ్చే అవకాశం ఉంటుందని వాటి వల్ల అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉందని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మురికి నీరు ఉన్న చోట బ్లీచింగ్ చల్లడం ద్వారా నివారణ చేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సిహెచ్ఓ సొరకాయల శెట్టి, పిహెచ్ఎన్ పుష్ప, సూపర్వైజర్ శ్రీనివాసులు, పద్మ, సీనియర్ అసిస్టెంట్ ఉమా దేవి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్స్, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీకి సంబంధించి లక్ష్మీ పాల్గొన్నారు.

# మహిళలకు చట్టాలపై అవగాహన సదస్సు



**కావలి, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా ఐసిడిఎస్ పీడీ, డిఆర్డిఏ, పీడీ ఆదేశాల మేరకు శుక్రవారం కావలి మండలంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు డి.థెరిసా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రోగ్రాం ఏపీఎం పి.వి. కృష్ణారావు ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఐసిడిఎస్ అడ్వకేట్ మంజుల సఖి వన్ స్టాప్ సెంటర్ జి.సాధన, 42 గ్రామాల సంఘాల నుంచి అధ్యక్షులు, కార్యదర్శులు వివోఏలు గ్రూప్ సభ్యులకు ఈ అవగాహన సదస్సును నిర్వహించారు. సెంటర్ నుండి జి.సాధన ఐసిడిఎస్ నుండి పి.మంజుల పాల్గొని సిబ్బందికి చట్టం గురించి, చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098, ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 181112 సైబర్ క్రైమ్, చైల్డ్ మ్యారేజి అండ్ ప్రొఫెషన్ చట్టం గురించి క్షుణ్ణంగా వివరించారు. అలాగే బాల్య వివాహాల వలన కలిగే నష్టాలను, వాటిని ఏ విధంగా అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలు బాల్య వివాహాలు జరిపించిన వారి తల్లిదండ్రులపై ఎటువంటి చట్టాలు వర్తిస్తాయె.. వారికి ఏ రకమైన శిక్షలు, ఏ విధంగా జరిమానాలు విధిస్తారో.. వివరించారు. అనంతరం లైంగిక వేధింపుల గురించి ఏ విధంగా రక్షించుకోవాలో ఆత్మ రక్షణ చేసుకోవాలో, ప్రతినెల జరిగే సంఘమిత్ర ఈసీ సమావేశంలో ఉల్లాస్, సూర్య ఘర్, బ్యాంకు లింకేజీ శ్రీనిధి మొదలు కార్యక్రమాల గురించి కూడా వారితో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం, సీసీలు, ఐసిడిఎస్ మంజుల, అంగన్వాడి సూపర్వైజర్లు కృపమ్మ, విజయలక్ష్మి, సీసీలు ఎస్కే రసూల్, మాలకొండయ్య, చిరంజీవి, ప్రసాద్ మాల్యాద్రి, శివయ్య, అంగన్వాడి టీచర్లు, సంఘమిత్ర ఓబి, సంఘ బంధాల అధ్యక్షురాలు, వివో ఏలు పాల్గొన్నారు.

## శ్రామికులకు కేంద్ర పథకాలను అమలు చేయాలి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న శ్రామికులందరికీ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకాలను తప్పనిసరిగా నమోదు చేయించాలని ఎంపీడీవో కే.శ్రీనివాసరెడ్డి తెలిపారు. మే నెల 1వ తేదీ నాటికి ఈ కార్యక్రమం పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని ఉపాధి హామీ శ్రామికులందరికీ ప్రీమియం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల లోపు శ్రామికులు సంవత్సర చందాగా 20 రూపాయలు చెల్లించి సభ్యులుగా చేరవచ్చున్నారు. ఈ పథకం ద్వారా ప్రమాదవశాత్తు మరణిస్తే 2 లక్షల రూపాయలు నామినీకి అందజేయబడుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రధానమంత్రి జీవన జ్యోతి సురక్ష యోజన పథకం కింద 18 నుండి 50 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారు సంవత్సరానికి 436 రూపాయలు చెల్లించి సభ్యునిగా చేరాలన్నారు ఈ పథకం ద్వారా ప్రమాద మరణం జరిగినట్లయితే లేదా సాధారణ మరణం జరిగిన రెండు లక్షల రూపాయలు నామినీకి అందజేస్తారని తెలిపారు. ఒక పథకము లేదా రెండు పథకాలలో చేరవచ్చని తెలియజేశారు. కావున ఉపాధి హామీ శ్రామికులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ మర్చిపోవలసిందిగా ఆయన కోరారు.

## డొక్కా సీతమ్మ చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జనసేనపార్టీ ఏపీ టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, సీనియర్ నాయకులు నూనె మల్లిఖార్జున యాదవ్ ఆధ్వర్యంలో 13వ రోజు ఆమని గార్డెన్స్ వద్ద ఉన్న డొక్కా సీతమ్మ చలివేంద్రం నందు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గునుకుల కిషోర్, పి.చంద్రశేఖరెడ్డి, కృష్ణారెడ్డి, మార్కెట్ సురేష్, హరి రెడ్డి, గుర్రం కిషోర్, శ్రీపతి రాము, ప్రసాద్ యాదవ్, పి.శ్రీకాంత్, దాసరి పోలయ్య,రాజేష్, వెంకటేశ్వర్లు, రాధమ్మ, జనసేన నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.

## మధుసూదన్ కుటుంబానికి అండగా ఉంటాం

▶ సలహాదారులు జి.సతీష్‌రెడ్డి, ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** ఇటీవల జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాది దాడిలో ప్రాణాలు కోల్పోయిన నెల్లూరు జిల్లా కావలికి చెందిన సోమిశెట్టి మధుసూదన్ రావు కుటుంబాన్ని శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక సలహాదారులు జి.సతీష్ రెడ్డి కావలి ఎమ్మెల్యేతో కలిసి మధుసూదన్ రావు గృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటామని సతీష్‌రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, మీ కుటుంబంకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటూ యోగ క్షేమాలు తెలుసుకుంటూ ఉంటారని తెలిపారు. వారి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం మీకు తోడుగా ఉంటుందని భరోసా కల్పించారు. అనంతరం కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి కుటుంబానికి తోడుగా ఉంటారని ప్రభుత్వ ప్రత్యేక సలహాదారులు జీ. సతీష్ రెడ్డి మరణించిన మధుసూదన్ రావు తల్లిదండ్రులకు హామీ ఇవ్వడం జరిగింది. ప్రభు రోజుల్లో ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా ప్రభుత్వంతో మాట్లాడి సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.అలాగే మధుసూదన్ రావు మరణం రాష్ట్రాన్ని కలచివేసిందని, తద్వారా దేశం మొత్తం కావలి వైపు చూడడం జరిగిందని తెలిపారు. కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు సిబ్బంది బిజెపి నాయకులు అమర సుబ్బారావు పాల్గొన్నారు.

# శాఖల వారీగా నివేదికలు సిద్ధం చేయండి

## ఆత్మకూరులో అధికారులతో సమీక్షించిన మంత్రి ఆనం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మే 1న ఆత్మకూరుకు విచ్చేస్తున్నందున ఆయా శాఖలకు సంబంధించిన సమగ్ర నివేదికను అధికారులు సిద్ధం చేయాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచించారు. శుక్రవారం రాత్రి ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో మంత్రి ఆనం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆత్మకూరు అభివృద్ధికి సంబంధించి పట్టణానికి అవసరమైన రోడ్లు, తాగునీరు, డ్రైనేజీలు, వార్డులు వారీగా ఇల్లు ఇంటి స్థలాలు లేని అర్హుల జాబితాలు, శాఖల వారీగా నివేదికలు సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఎంఎస్ఎంఈ పార్కుకు ప్రస్తుతం ఎంత నీరు కావాలి, భవిష్యత్తులో పరిశ్రమలు ఏర్పాటు అయిన తర్వాత ఎంత నీరు అవసరమవుతుందో కూడా అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు. ఆత్మకూరు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పదో తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను మంత్రి అభినందించారు. ఈ సమావేశంలో ఆర్డీవో పావని, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, డీఎస్పీ వేణుగోపాల్, ఆర్ అండ్ బి ఎస్ఈ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## పహల్గాం ఉగ్ర దాడికి జనసేన నిరసన




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కాశ్మీర్లోని పహల్గాంలో ఉగ్రవాద మూకలు అమాయక పర్యాటకాలపై జరిపిన దారుణ మారణకాండకు నిరసనగా, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మూడు రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా సంతాప దినాలుగా ప్రకటించడమే కాకుండా, జనసేన పార్టీ తరఫున రాష్ట్ర వ్యాప్తంగా ఈ మూడు రోజులు నిరసన కార్యక్రమాలు చేయడం జరిగింది. ఇందులో భాగంగా శుక్రవారం మూడో రోజు ఆత్మకూర్ మున్సిపల్ బస్టాండ్ దగ్గర అంబేద్కర్ బొమ్మ ముందు గత మూడు రోజులుగా ఏర్పాటు చేసిన టెంట్ నందు నిరసన కార్యక్రమం జరిపి తదనంతరం మున్సిపల్ బస్టాండ్ నుండి స్థానిక బిఎస్సార్ సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లి బి.ఎస్.ఆర్ సెంటర్ నందు మానవహారం ఏర్పాటు చేసి జనసేన పార్టీ నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ.. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద మూకలు దాడుల సమయంలో పర్యాటకులను ముస్లింలు, హిందువులుగా విభజించి హిందువులనే టార్గెట్ చేసుకొని వారిని కాల్చి చంపడం జరిగింది. ఇది ముమ్మాటికి పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు జరిపిన అతి దారుణమైన కుట్ర. కులమతాలకు అతీతంగా సోదర భావంతో మెలిగే భారతీయుల మధ్య మత విద్వేషాలను రెచ్చగొట్టి తద్వారా భారత దేశ సమగ్రతను, శాంతి భద్రతలను భగ్నం చేయాలన్న ఉగ్రవాదుల కుట్రలను తిప్పికొడతామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ తరఫున మోడీకి విజ్ఞప్తి చేయడం జరిగింది. మోడీ.. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద ముష్కర మూకలు తూటాలకు బలైన హిందూ సోదరుల శరీరం నుండి చిందిన ప్రతి రక్తపు బొట్టు సమాధానాన్ని కోరుతుందని తెలిపారు. భవిష్యత్తులో భారత్ వైపు కన్నెత్తి చూడాలంటే భయపడే విధంగా పాకిస్తాన్కు, పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద మూకలకు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని తెలియజేశారు. ఈ ఉగ్రవాద మూకల దాడులకు, వీరి తాటాకు చప్పుళ్ళకు భారత్ ఎప్పటికీ తలవంచదని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు జనసేన పార్టీ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో అన్ని నియోజకవర్గాల నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

## పరిశ్రమలకు శుద్ధి కేంద్రాల నీటి వినియోగానికి ప్రణాళికలు : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని మురుగునీటి శుద్ధి కేంద్రాల ద్వారా శుద్ధి చేయబడిన నీటిని స్థానిక పరిశ్రమలకు సరఫరా చేసి పారిశ్రామిక అవసరాలకు వినియోగించేలా ప్రణాళికలు యోచిస్తున్నామని కమిషనర్ వై.ఓ.నందన్ ప్రకటించారు. కృష్ణపట్నం పోర్టు పరిసర పరిశ్రమల ప్రతినిధులు, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశాన్ని కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరపాలక సంస్థ పరిధిలోని మూడు ప్రధాన మురుగునీటి శుద్ధి కేంద్రాల ద్వారా శుద్ధి చేయబడిన నీటిని వ్యవసాయ అవసరాలతో పాటు పారిశ్రామిక అవసరాలకు కూడా వినియోగించవచ్చని తెలిపారు. పెద్ద సంఖ్యలో పరిశ్రమలు ఉన్న కృష్ణపట్నం పోర్టు ప్రాంతానికి శుద్ధి చేసిన నీటిని సరఫరా చేసేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించమని అధికారులను కమిషనర్ ఆదేశించారు. మురుగునీటి శుద్ధి కేంద్రాల నీటి పునర్వినియోగానికి సంబంధించిన ప్రతిపాదనలను పూర్తిగా సిద్ధం చేసి రాష్ట్రపట్టణ పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ లకు నివేదించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, డిఈఈలు సుధేష్ణ, రఘురాం, వివిధ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఆనం

*(మొదటి పేజీ తరువాయి)*

ఆత్మకూరులోని గిరిజన కాలనీలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి స్వయంగా ఒకటి, రెండు గిరిజనుల నివాసాలకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తారని, ఆ కుటుంబాల ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని వారి జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం తరఫున సీఎం భరోసా కృంచనున్నారని, ఆత్మకూరులో నిర్వహించే ప్రజా వేదిక కార్యక్రమంలో ప్రజల సమస్యలు తెలుసుకుని వాటికి ముఖ్యమంత్రి పరిష్కారం చూపనున్నారని మంత్రి ఆనం పేర్కొన్నారు. టీడీపీ కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొని పార్టీ భవిష్యత్ కార్యాచరణ, పార్టీ బలోపేతంపై ఒక గంటపాటు సుమారు 300 నుంచి 400 మంది కార్యకర్తల సలహాలు సూచనలు తీసుకుంటారన్నారు. మే 1న మేడే కార్మిక దినోత్సవం పురస్కరించుకొని కార్మికులతో సీఎం ప్రత్యేకంగా సమావేశమై వారికి శుభాకాంక్షలు తెలుపనున్నారన్నారు. కార్మికులతో మమేకమై వారి సమస్యలను ముఖ్యమంత్రి తెలుసుకుంటారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సలహాల మేరకు తెలుగుదేశం పార్టీకి ఆత్మకూరును కంచుకోటగా నిలిపేందుకు కృషి చేస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో భూమిరెడ్డి పావని, పలు శాఖల అధికారులు, తెలుగుదేశం నాయకులు తాళ్ళూరు గిరి నాయుడు, తుమ్మల చంద్రా రెడ్డి, పుమి శైలజా రెడ్డి, దావా పెంచల రావు, గోపారం వెంకట రమణమ్మ (మున్సిపల్ చైర్మన్), కేతా వేణు గోపాల్ రెడ్డి (ఎంపీపీ), సుంకర పెంచలచౌదరి, కేతా విజయ భాస్కర్‌రెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, కిలారి సుబ్రహ్మణ్యం నాయుడు, గొట్టిగుండాల బుజ్జి రెడ్డి, పలువురు నాయకులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వరి ఆలయంలో రాహుకాల పూజలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దుర్గా మిట్టలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం సందర్భంగా భక్తులు రాహుకాల పూజలో అధిక సంఖ్యలో రాహు కాల దీపాలు వెలిగించి రాహుకాల పూజలలో పాల్గొన్నారు. తదుపరి శ్రీ అమ్మవారిని దర్శించి ఉచిత ప్రసాద వినియోగం బెల్లం పొంగలి స్వీక రించడం జరిగినది. సాయంత్రం శ్రీ సుందరే శ్వర స్వామి దేవస్థానం నందు ప్రదోషపూజ, శ్రీ స్వామివారి అభిషేకం అత్యంత వైభవంగా జరి గింది. భక్తులు పాల్గొని పంచామృత తీర్థంను స్వీకరించారు. అనంతరం పల్లకి సేవ కార్యక్ర మం ఘనంగా జరిగింది. సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకగా నిర్వహించారు.

## ప్రతిభా బలిజ విద్యార్థులకు పారితోషికాలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఉమ్మడినెల్లూరు జిల్లాలోని ప్రతిభావంతులైన బలిజ విద్యార్థులకు డెల్టా హాస్పెటల్ ఎండి, ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ పోకల రవి ఆధ్వర్యంలో ప్రతిభా అవార్డులు, పారితోషికాలు ప్రతి ఏటా లాగే ఈదపా కూడా ఇచ్చేలా నిర్ణయించారు. అందుకు అర్హులైన విద్యార్థులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని డాక్టర్ రవి పేర్కొన్నారు. పదవ తరగతి ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు 550 మార్కులు ఆపైన సాధించిన వారు అర్హులని, పదవ తరగతిలో ప్రైవేటు పాఠశాలలో చదివిన విద్యార్థులు 570మార్కులు ఆపైన సాధించిన విద్యార్థులు అర్హులని, ఇంటర్మీడియట్‌లో చదివిన విద్యార్థులు 950 మార్కులు ఆపైన సాధించిన విద్యార్థులు అర్హులనిపేర్కొన్నారు. పతి విద్యార్థి మార్క్స్ మెమో, ఆధార్, ఫోన్ నెంబర్‌తో ఈ వాట్సప్ ద్వారా నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. 9450510891, 9491923117 పోత రాజు అనిల్ కుమార్ బిస్ అధ్యక్షుడు, కమతంసుబ్బారావు, ఏపీ కాట్వా రాష్ట్ర ఉపాధ్యక్షులకు పంపాలని డాక్టర్ రవి పేర్కొన్నారు.

## సిరిజాహ్నావికి సత్కారం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ఆర్యవైశ్య ప్రముఖులు ఆర్యవైశ్య సంఘం ప్రోగ్రాం కన్వీనర్ విట్స్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ వివి సునీల్ కుమార్ కళ్యాణి వారి కుమార్తె సిరి హన్వి ఇంటర్మీడియట్లో 988/1000 వారి కుమారుడు జశ్వంత్ గుప్తా పదో తరగతిలో 583/600 మార్కులతో విజయ దుందుభి మోగించి ఆర్యవైశ్యుల కు వన్నెతెచ్చిన శాలువాతో సత్కరించి, ఘనంగా అభినందించి ఇంకా రాబోవు ఉన్నత చదువులోనూ మంచి ఉన్నత స్థితిలో ఉండాలని వారు వారిని ఆశీర్వదించారు. అనంతరం అమర వేదగిరి మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఇంకా మంచి ర్యాంకులు సాధించి తల్లిదండ్రులకు మంచి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం కమిటీ సభ్యులు నల్లూరి రోశయ్య, రాజా రమణయ్య, బొగ్గవరపు సత్య, ఎల్సురి రవి, కందుకూరి సుబ్బు, సత్యనారాయణ బాబు, ఓరిగంటి సురేష్,పొత్తూరు సురేంద్ర, పెండ్యాల వేమారావు, ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు, చిదెళ్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

## బిడ్డలతో తల్లి అదృశ్యం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలో జెఆర్ పేటలో నివాసం ఉండే సాలగ్రామ శాంతి కుమారి అను ఆమె కుటుంబ విషయాలలో మన స్థాపన చెంది ఈ నెల 21వ తేదీన తన కుమారుడు, కుమార్తెలతో ఇంటినుండి వెళ్ళిపోయింది. ఆమె కుమారుడు రామ వెంకట కాశీ విశ్వనాథం (6), కుమార్తె జాహ్నవి హర్షిత వర్ధనిలతో కలిసి ఎవరికి సమాచారం ఇవ్వకుండా ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. వారి ఆచూకీ గురించి ఎవరికైనా తెలిసిన యెడల ఆత్మకూరు సీఐ 9440796371, ఎస్ఐ 9440796390 నంబర్లకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ జిలాని కోరారు.

# పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పరిసరాలను అందరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆత్మకూరు అర్బన్ వైద్యశాల వైద్యురాలు డాక్టర్ షేక్.అస్మా కోరారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు అర్బన్ వైద్యశాల ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు పట్టణంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం అవగాహనా సదస్సు కూడా నిర్వహించారు. వైద్యులు వైద్య సిబ్బంది. నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణంలోని పట్టణ అర్బన్ వైద్యశాల వైద్యురాలు డాక్టర్ షేక్ అస్మా ఆధ్వర్యంలో వైద్యశాలకు చెందిన ఆశా వర్కర్లు ఏఎన్‌ఎంలు ఇతర సిబ్బంది ఆత్మకూరు పట్టణంలో ర్యాలీలో పాల్గొన్నారు. డాక్టర్ షేక్ అస్మా ఆధ్వర్యంలో హెల్త్ సూపర్వైజర్ సిద్ధం సుధాకర్, వైద్యశాల ఏఎన్‌ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్న ఈ ర్యాలీ అర్బన్ ప్రభుత్వ హాస్పిటల్ నుండి బయలుదేరి బిఎస్సార్ సెంటర్ మీదగా




ర్యాలీ నిర్వహిస్తూ తిరిగి వైద్యశాలకు చేరుకున్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ ర్యాలీలో దోమ పుట్టకూడదు దోమ కుట్టకూడదు అంటూ నినాదాలు చేస్తూ మలేరియా వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం అర్బన్ వైద్యశాల వైద్యురాలు డాక్టర్ షేక్.ఆస్మా మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో నేడు ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు పట్టణంలో మలేరియా వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ తమ సిబ్బందితో ర్యాలీ నిర్వహించామని ప్రజలు తమ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, దోమల పట్ల అప్రమత్తంగా ఉంటూ వ్యాధి లక్షణాలను వ్యాధి నివారణను వైద్యుల ద్వారా తెలుసుకొని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ర్యాలీలో పాల్గొన్న తమ వైద్య సిబ్బందికి పట్టణ ప్రజలకు డాక్టర్ ఆస్మా ధన్యవాదాలు తెలిపారు. అర్బన్ వైద్యశాల హెల్త్ సూపర్వైజర్ సిద్ధం సుధాకర్ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# వైభవంగా గంగమ్మ తల్లి మండల పూజ మహోత్సవాలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ గంగమ్మ తల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహించి 41 రోజులు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం భక్తులు వైభవంగా మండల పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గణపతి పూజ, పుణ్యా వచనం, నవగ్రహ మండపరాధన, కలశ స్థాపన, అమ్మవారికి వివిధ ద్రవ్యాలతో పంచామృత అభిషేకాలు, విశేషాలంకరణ, కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి జల్లి స్నానం, అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామం తో పాటు పరిసర గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

**అమ్మవారికి వెండి కిరీటం ప్రకటన :** గంగమ్మ తల్లి అమ్మవారికి గ్రామానికి చెందిన స్వర్గీయలోక. రాధాకృష్ణమూర్తి కుమారుడు శివాలయ అర్చకులు మరియు పౌరోహితులు వెంకట ప్రసాద్ శర్మ తన తండ్రి జ్ఞాపకార్థం వెండి కిరీటాన్ని బహుకరిస్తానని ప్రకటించినట్లు ఆలయ చైర్మన్ పాముల రమణయ్య తెలిపారు. శర్మ కుటుంబానికి ఆలయ కమిటీ అభినందనలు తెలిపారు.

# ప్రైవేట్ స్కూల్స్ సమస్యలను పరిష్కరిస్తాం : ఎమ్మెల్సీ పర్వత రెడ్డి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తిరుపతి అన్నమయ్య జిల్లాల పర్యటనలో భాగంగా తలకోనలో ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్లతో తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి అపస్మా ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్లు అందరూ హాజరై ప్రైవేట్ స్కూల్స్ ఎదుర్కొంటున్న సమస్యలపై చంద్రశేఖర్ రెడ్డి తో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమస్యలు అధిగమించే దిశగా పరస్పర సహకారంతో ముందుకు పోవాలని సూచించారు. ప్రైవేట్ స్కూల్ సమస్యలు పరిష్కారంలో తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని వారికి తెలియజేశారు. అనంతరం



మదనపల్లెలోని విద్యాసంస్థల అధినేత రఘునాథరెడ్డి అన్నమయ్య జిల్లా కలికిరిలోని విద్యాసంస్థల అధినేత ఆదినారాయణరెడ్డి తిరుపతి బాకరాపేట జనార్దన్ రెడ్డిలకు డాక్టరేట్ రావడంతో పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వారిని ప్రత్యేకంగా అభినందించారు.

# శని కల రజిని ప్రథమ వర్ధంతికి హాజరైన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో పాత ఊరుకు చెందిన ఏఎస్‌ఐగా రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న చేనికల. సాయికుమార్ సతీమణి రజిని చనిపోయి సంవత్సరం అయినది మొదటి సంవత్సరీక కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. మొదటిగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు. అలాగే కావలి పట్టణానికి చెందిన తొమ్మిదో వార్డు తోటకు చెందిన కావలి రూరల్ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్‌గా పనిచేయుచున్న సూరిశెట్టి నాగ రమేష్ ఇటీవల అనారోగ్యంతో చెన్నైలో మరణించారు. వారి గృహానికి వెళ్లి భౌతిక కాయని దర్శించి పూలమాలలు వేసి నిర్మాలులు అర్పించారు. అందరం వారి కుటుంబ సభ్యులను తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవం




**చేజర్ల, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన చేజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శనివారం వైద్యాధికారి డాక్టర్ మెహతాబ్ ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మలేరియా అంతం మనతోనే అందరిలో మార్పు వస్తే మలేరియా అంతమవుతుంది అన్న స్లోగన్‌ను ప్రజలకు తెలియపరిచారు. మలేరియా జ్వరం చలి వణుకుతో కూడిన అధిక జ్వరం రోజు విడిచి రోజు రావచ్చు ఈ జబ్బును రక్త పరీక్ష ద్వారా మీ సమీపా ఆరోగ్య కేంద్రం నందు ఉచితముగా పరీక్షలు చేయించుకోవచ్చు, దోమలు పుట్టకుండా, దోమలు కుట్టకుండా, మీ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు ర్యాలీ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చంద్రయ్య, ఆసుపత్రి సిబ్బంది, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులతో జేసీ సమావేశం



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లాలోని అన్ని గ్యాస్ ఏజన్సీల నిర్వాహకులతో ఐవిఆర్ఎస్ సర్వే విషయమై జాయింట్ కలెక్టర్ కార్తీక్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. సిలిండరు డెలివరీ నిమిత్తం గ్యాస్ డెలివరీ బాయ్స్ వినియోగదారుల వద్ద అధిక ధరలు వసూలు చేస్తున్నారన్న ఫిర్యాదులు అందిన నేపథ్యంలో తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్యాస్ బుక్ చేసిన వెంటనే సకాలంలో ప్రజలకు సిలిండర్ డెలివరీ కావాలని సూచించారు. వినియోగదారులందరూ తప్పనిసరిగా సంబంధిత గ్యాస్ ఏజన్సీల్లో ఈ కేవైసీ పూర్తి చేయాలని, ఇంకనూ కొంతమంది వినియోగదారులు సదరు ప్రక్రియ పూర్తి చేసియుండలేదని, వాటి పట్ల దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు.

# బీజేపీలో భారీగా చేరికలు




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** వెంకటేశ్వరపురం 54వ డివిజన్ నుంచి ప్రముఖ నాయకుడు షేక్ పీర్ సాహెబ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బీజేపీలో చేరికలు జరిగాయి. ఆయన నాయకత్వంలో సుమారు 30 మంది యువకులు, మహిళలు భారతీయ జనతా పార్టీలో సభ్యత్వం పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి హాజరై కొత్తగా పార్టీలో చేరిన వారిని అభినందించారు. ఈ సందర్భంగా షేక్ పీర్ సాహెబ్ మాట్లాడుతూ.. "ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు నన్ను ప్రభావితం చేశాయి. దేశాభివృద్ధి దిశగా జరుగుతున్న బీజేపీ ప్రయాణంలో భాగస్వాములమవడం సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు డి.వెంకటేష్, శివకుమార్, రంగపట్నం శ్రీనివాసులు, పో. కురు మాధవ్, అశోక్ కుమార్, చచ్చాల ప్రసాద్, జి.నరసింహులు నాయుడు, దాసరి శరవణ తదితర మండల, జిల్లా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పార్కులలో వసతులు కల్పించి అందుబాటులోకి తెండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** పట్టణ పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ ఆలోచనల మేరకు నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని పార్కులలో జిమ్ పరికరాలు, పచ్చదనం, పెయింటింగ్ తదితర మౌలిక వసతులను కల్పించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కమిషనర్ నందన్ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ శుక్రవారం 4, 5, 9వ డివిజన్లు జాకీర్ హుస్సేన్ నగర్, రేబాల వారి వీధి పరిసర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్బంగా కమిషనర్ మాట్లాడుతూ.. డివిజన్ల పరిధిలో పార్కులను అభివృద్ధి చేసి పార్కులలో అవసరమైన ఆట వస్తువులు, క్రీడా పరికరాలు, వ్యాయామ సౌకర్యాలను, పాదచారుల ట్రాక్, పచ్చదనం, పెయింటింగ్, బెంచీలు తదితర మౌళిక సదుపాయాలను కల్పించి ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పార్కులను అభివృద్ధి చేసి త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తేనున్నామని కమిషనర్ వెల్లడించారు. అన్ని డివిజనుల్లో ప్రధాన డ్రైను కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత క్రమం తప్పకుండా జరపాలని సూచించారు. అవసరమైన అన్ని ప్రాంతాల్లో డ్రైను కాలువల నిర్మాణాలకు ప్రణాళికలను సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. నగరవ్యాప్తంగా ప్రణాళికాబద్ధమైన పారిశుధ్య నిర్వహణకు, దోమల నిర్మూలనకు ప్రతిష్టాత్మక చేపట్టిన భూగర్భ డ్రైను వ్యవస్థలో అన్ని గృహాలను అనుసంధానం చేసి, పరిశుభ్రమైన నగరంలా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని కమిషనర్ తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని ఖాళీ స్థలాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా యజమానులకు నోటీసులు జారీ చేస్తున్నామని, ప్రతి ఒక్కరు తమ స్థలాల చుట్టూ ప్రహరీ నిర్మాణం, గేటు ఏర్పాటు, తగిన రక్షణ చర్యలను తీసుకుంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు దోహదపడాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ. రహంతు జానీ, డీఈఈ రఘురాం అధికారులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కార్పొరేషన్ కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే సమీక్ష



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ కార్యాలయంలో కొండయ్య పాలెం గేట్ మరియు బీవీ నగర్ రైల్వే బ్రిడ్జిలపై నగర్ కమిషనర్ నందన్, ఆర్డీవో, విద్యుత్ శాఖ, పబ్లిక్ హెల్త్ శాఖ, కార్పొరేషన్, రైల్వే శాఖ అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం శుక్రవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొండాయపాలెం గేట్, బీవీ నగర్ రైల్వే గేట్ వద్ద రైల్వే అండర్ బ్రిడ్జిలు లేనందున ప్రజలు అనేక సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్నారని, ఎట్టకేలకు ఈ యొక్క రైల్వే గేట్లు వద్ద కేంద్ర రైల్వే శాఖ రైల్వే అండర్ బ్రిడ్జిలను మంజూరు చేసిందని ఆయన తెలియజేశారు. అధికారులందరినీ సమన్వయం చేసుకొనే బాధ్యత తానే తీసుకొని మే 10వ తేదీ లోపల వివిధ శాఖల అధికారుల సహకారాన్ని రైల్వే శాఖ అధికారులకు అందిస్తామని ఆయన తెలియజేశారు. అదేవిధంగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వారి సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రోత్సాహంతో జూన్ నెలాఖరు లోపు టెండర్లు సైతం పిలుస్తానన్నారు. ఈ యొక్క కొండయ్యపాలెం గేట్, బీవీ నగర్ రైల్వే గేట్ వద్ద రైల్వే అండర్ బ్రిడ్జిలు నిర్మాణం నెల్లూరు నగరానికి, ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# పాకిస్తాన్ ఉగ్రవాదులను తరిమికొడదాం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జమ్మూ కాశ్మీర్లో పహల్గాం వద్ద పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ.. జనసేన పార్టీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో ప్రదర్శన, మానవహారం నిర్వహించారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం శుక్రవారం ఉదయం 11 గంటలకు, మద్రాసు బస్టాండ్, కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న వీరేశలింగం పంతులు విగ్రహం వద్ద జనసేన నాయకులు మానవహారం, మృతుల కుటుంబాలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నూనె మల్లికార్జున్ యాదవ్, గునుకుల కిషోర్, పావుజెన్నీ చంద్రశేఖర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ముష్కరులపై నిప్పులు చెరిగారు. పాకిస్తాన్ ఉగ్రవాదుల అరాచక చర్యలు పెచ్చుమీరుతున్నాయని, అమాయకులను బలి తీసుకున్న వారిని తరిమి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. కావలికి చెందిన సోమిశెట్టి మధుసూదన్ ముష్కరుల చేతిలో మృతి చెందడం బాధాకరం అన్నారు. ఇలాంటి ఘటనలను యావత్ భారతదేశం ముక్తకంఠంతో ఖండించాలని తెలిపారు. విషయం తెలిసిన వెంటనే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్ హుటాహుటిన కావలి రావడం, బాధిత కుటుంబాలను పరామర్శించడం, మృతుడు మధుసూదన్‌కు నివాళులర్పించడం జరిగిందన్నారు. దేశంలో అరాచకాలు సృష్టిస్తున్న ఉగ్రవాదులను అణిచివేయాల్సిన అవసరం ఉందన్నారు. దీనిపై ప్రధాని మోడీ కూడా కఠినమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని చెప్పారు. మృతి చెందిన కుటుంబాలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందన్నారు. జనసేన పార్టీ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని చెప్పారు. పాకిస్తాన్‌కు గట్టిగా బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు కారంపూడి కృష్ణారెడ్డి, ఏటూరి రవికుమార్, మార్కెట్ సురేష్, గుడిహరి రెడ్డి, డివిజన్ ఇంచార్జిలు, గుర్రం కిషోర్, బత్తల శ్రీకాంత్, షేక్ కరీం, పవన్ యాదవ్, శ్రీకాంత్ పెనేటి పెనుమల్లి రాజశేఖర్, మేకల ప్రసాద్ యాదవ్, దాడి భానుకిరణ్, షేక్ షఫీ, దివాణం సురేష్‌బాబు, సుధా మాధవ్, రిషికేష్ యాదవ్, ప్రశాంత్ రామ్, వెంకటేశ్వర్లు కోర్టు, దాడి భానుకిరణ్, సర్వేపల్లి మహేష్ శర్మ, సర్వేపల్లి సూర్యశర్మ, సర్వేపల్లి మనోజ్ శర్మ, వెంకీ, సంతోష్, యాసీన్, నవీన్, అజీజ్, సుధీర్, నాగరాజు, గణేష్, పత్తి రాము, రాంబాబు, రవి నాయుడు, మల్లేష్, కృష్ణారావు, భాస్కర్, మూలపేట మహేష్, చైతన్య, శ్రీను, రాజా, లోక్ సాయి, ఆఫీస్ ఇంచార్జ్ జమీర్ పాల్గొన్నారు.



## అమ్మవారి దశనార్థం వచ్చిన రాష్ట్ర సలహాదారు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీ రాజరాజేశ్వరీ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సలహాదారులు గుండ్ర సతీష్ రెడ్డి అమ్మవారి దశనార్థం విచ్చేయడం జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు వేద పారాయణ దారుడు ఘన స్వాగతం పలికి శ్రీ సుందరేశ్వర స్వామి దేవస్థానం, శ్రీ అమ్మవారి దేవస్థానంలో ఖడ్గమాల పూజా కార్యక్రమాలు చేసి వేదమంత్రాలతో ఆశీర్వచన కార్యక్రమాలు చేయడం జరిగింది. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగిందని సహాయ కమీషనర్, కార్యనిర్వహణాధికారి జనార్దన్‌రెడ్డి తెలిపారు.

## ప్రదోషకాల అభిషేకం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ములాపేటలో వేంచేసియున్న శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం త్రయోదశి పర్వదినం పురస్కరించుకొని ఆలయంలో శ్రీ మూలస్థానేశ్వర స్వామికి, స్వామికి అభిముఖంగా ఉన్న నందిస్వరునికి విశేషంగా అభిషేకాలు నిర్వహించారు. ఈ వేడుకను చూడడానికి భక్తులు విశేషం గా తరలి వచ్చారు. అనంతరం రాత్రి నంది మీద స్వామి అమ్మవార్ల పల్లకి సేవ జరిపారు. ఈ వేడుకలు ఆలయ కార్యనిర్వహణాధికారి ఆర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి, ఆలయ సిబ్బంది ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## ప్రముఖులను కలిసిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ. నందన్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రముఖులు మాజీ డిఆర్డిఓ చైర్మన్ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక సలహాదారులు డాక్టర్ జి. సతీష్ రెడ్డి ని స్థానిక టేక్కేమిట్టలోని వారి నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, నెల్లూరు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్, జాయింట్ కలెక్టర్ కార్తీక్‌లను వారి వారి కార్యాలయంలో విడివిడిగా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## భగవద్రామానుజాచార్యుల అవతారోత్సవాలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రంగనాయకులపేటలోని శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానం నందు శుక్రవారం భగవద్రామానుజాచార్యుల 1008వ అవతారోత్సవాలు సందర్భంగా రెండవ రోజు ఉదయం తిరుమంజనం జరిగింది. సాయంత్రం మంగళ శాసనోస్తవం తదుపరి పేట ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఉభయకర్తలుగా శ్రీ ముప్పిరాల నరసింహాచార్యులు నిర్దిష్ట ధర్మదాయం' వ్యవహరించారు. ఈ కార్యక్రమంకు ఆలయ ఈఓ ఆళ్ళ శ్రీనివాస రెడ్డి, దేవస్థాన సిబ్బంది అర్చకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.